


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

## గ్రేటర్ హైదరాబాద్

శనివారం 10 జనవరి 2026 పేజీలు 10














## నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేసి,అర్హులైన ప్రతి విద్యార్థికి ఉపకార వేతనాలు అందించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ జి. జితేందర్‌రెడ్డి..





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పదవ తరగతి పరీక్షలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ జి. జితేందర్‌రెడ్డి అధికారులను సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొని ఎస్.ఎస్.సి. యాక్షన్ ప్లాన్,ప్రీ-మాట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తుల పురోగతపై జిల్లా విద్యాశాఖాధికారిణి,జిల్లా సంక్షేమ అధికారులతోకల్సి సమీక్షించారు. పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు,రివిజన్ టెస్ట్‌లు, అభ్యాయసం, సులభతరం చేసేందుకు అభ్యాస దీపిక పేరుతో స్టడీ మెటీరియల్, సాయంకాలం ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం అందించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారులకు ఆర్. రోహిణి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ జిల్లాలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా,విద్యార్థులు ప్రముఖ కళాశాలల్లో సీట్లు పొందేందుకు అత్యున్నత మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా ముందున్న 60 రోజులు కృషి చేయాలని ఆయన సూచించారు. తదుపరి ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తులపై సంక్షేమ శాఖల అధికారులను సమీక్షించారు. అర్హులైన ప్రతి విద్యార్థి ఈ పథకం నుంచి ప్రయోజనం పొందేలా చూసేందుకు చివరితేదిని పొడిగించబడినందున,దీనిపై ప్రత్యేక దృష్టిని సారించి, అర్హులైన ప్రతి విద్యార్థి ఈ పథకంకింద నమోదు చేసుకునేలా చూడాలని ఆయన సూచించారు. దరఖాస్తుకు కావల్సిన కుల,ఆదాయ పత్రాలు విద్యార్థులకు త్వరితగతిన అందేలా చూడాలనిన రెవెన్యూ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిలా సంక్షేమ అధికారులు, గురు కులాల కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజం కోసం యువత నడుం బిగించాలి : డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు



అమీర్ పేట,మేజర్ న్యూస్:పారదర్శకమైన పాలన అందించడం ద్వారానే ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని, అవినీతి రహిత సమాజం కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ నిరంతరం పోరాడాలని తెలంగాణ పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.యాక్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అవినీతిని ధైర్యంగా ప్రశ్నించడంతో పాటు సమాజంలో నిజాయితీపరులను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సంస్థ చేసే పోరాటంలో అన్ని రంగాల వారిని భాగస్వామ్యం చేయాలని, ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ గ్రామస్థాయి నుంచి పారదర్శక సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డాక్టర్ స్రవంతి, రాగి స్వప్న, గీతానంద్, సునిత, శిల్ప, హైదరాబాద్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, కొమటి రమేశ్ బాబు, వరికుప్పల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ పునరుజ్జీవనానికి సబర్మతి స్ఫూర్తి : అహ్మదాబాద్‌లో జీహెచ్‌ఎంసీ బృందం అధ్యయనం





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగర జీవనాడి మూసీ నదిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే లక్ష్యంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో అత్యంత విజయవంతమైన సబర్మతి రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టును మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నేతృత్వంలోని కార్పొరేటర్ల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మరియు పలువురు కార్పొరేటర్లు ఈ రెండు రోజుల స్టడీ టూర్‌లో పాల్గొన్నారు.

ప్రాజెక్టు ప్రత్యేకతలు: అధికారుల వివరణ

సబర్మతి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతినిధులు మరియు అహ్మదాబాద్ మున్సిపల్ అధికారులు ప్రాజెక్టు రూపకల్పనపై బృందానికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

మొత్తం 7 దశల్లో భాగంగా మొదటి దశ (11.5 కి.మీ) పూర్తయిందని, రెండో దశ మరో ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు.

ప్రత్యేక యంత్రాంగం: ఈ ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా ఒక సంస్థను ఏర్పాటు చేయడం ద్వారా పనులు వేగవంతం చేశామని అధికారులు తెలిపారు.

నిర్వాసితులకు భరోసా: రాజకీయ ప్రమేయం లేకుండా, ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల ప్రజలతో నేరుగా చర్చించి, వారికి మెరుగైన పునరావాసం కల్పించిన తీరును వివరించారు.

జీహెచ్‌ఎంసీ బృందం నది ఇరువైపులా ఉన్న వాకింగ్ ట్రాక్‌లు, థీమ్ పార్కులు మరియు పర్యావరణ హితమైన తోటలను సందర్శించింది. ముఖ్యంగా నదికి ఇరువైపుల ఉన్న తీరాలను కలుపుతూ అద్భుతమైన నిర్మాణ శైలితో రూపొందించిన అటల్ ఫుట్ బ్రిడ్జి బృందాన్ని విశేషంగా ఆకర్షించింది.

హైదరాబాద్‌కు దిక్సూచి

సందర్శన అనంతరం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన సబర్మతి నదిని నేడు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే పర్యాటక కేంద్రంగా మార్చిన విధానం అద్భుతమని కొనియాడారు.

వరద నియంత్రణ: నగర పునరుజ్జీవనంతో పాటు వరద నియంత్రణకు తీసుకున్న చర్యలు మూసీ ప్రాజెక్టుకు మార్గదర్శకంగా ఉంటాయని పేర్కొన్నారు.

ఈ పర్యటనలో గమనించిన ఉత్తమ విధానాలు సవాళ్లు మరియు పరిష్కారాలతో కూడిన ఒక సమగ్ర నివేదికను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు ఆమె తెలిపారు.

ఈ పర్యటన ద్వారా మూసీ తీరాన్ని పౌర కేంద్రిత పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి అవసరమైన స్పష్టమైన ప్రణాళిక సిద్ధం కానుంది.

ప్రాజెక్టు విజయానికి రాజకీయ జోక్యం లేకపోవడం మరియు నిర్వాసితులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చడమే ప్రధాన కారణమని అధ్యయన బృందం గుర్తించింది.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడ రంగాలలో రాణించాలి









రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 9 : విద్యార్థులు విద్యతోపాటు క్రీడ రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏఐజి హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అనుషా దాసరి అన్నారు. గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్ (మాదినగూడ) వార్షికోత్సవ వేడుకలు తరంగ్ పేరిట రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ అనుషా దాసరి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్య ఎంత అవసరమో.. ఆరోగ్యం కూడా అంతే అవసరమన్నారు. తల్లిదండ్రులకు తమ పిల్లలకు పౌష్టిక ఆహారం తీసుకోవడం అలవాటు చేయాలన్నారు. విద్యార్థులు ఉదయం లేవగానే వ్యాయామం, యోగా లాంటివి చేయాలని సూచించారు. నేటి పిల్లలే రేపటి దేశ భవిష్యత్తు అని వివరించారు. గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు ఆయా రంగాలలో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సభకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య రంగంలో ఏఐ విప్లవం





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగరంలో మురుగునీటి వ్యవస్థ నిర్వహణను మరింత ఆధునీకరించే దిశగా హైదరాబాద్ జలమండలి మరో కీలక అడుగు వేసింది. ఇప్పటికే రోబోటిక్ టెక్నాలజీతో దేశానికే ఆదర్శంగా నిలిచిన జలమండలి, ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ () మరియు శాటిలైట్ ఆధారిత టెక్నాలజీతో డీ-సిల్టింగ్ పనులు చేపట్టేందుకు సిద్ధమైంది.శుక్రవారం ఓ అండ్ ఎం డివిజన్-2 పరిధిలో ఈ సరికొత్త సాంకేతికత పనితీరును జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఏమిటీ టెక్నాలజీ? దీని ప్రత్యేకతలేంటి?సాంప్రదాయ పద్ధతులకు భిన్నంగా, మానవ ప్రమేయం లేకుండా అత్యంత వేగంగా పనులు పూర్తి చేయడం ఈ టెక్నాలజీ ప్రధాన ఉద్దేశ్యం. దీనిలోని ముఖ్యాంశాలు: స్మార్ట్ రోబోటిక్ వ్యవస్థ: నిలువుగా ఉండే మ్యాన్‌హోల్స్‌తో పాటు, భూగర్భంలో అడ్డంగా ఉండే పైప్‌లైన్లను కూడా సెల్ఫ్-డిటెక్టివ్ సెన్సార్ల సహాయంతో ఈ రోబోలు శుభ్రం చేస్తాయి.

ఆధారిత ముందస్తు అంచనా: పైపుల్లో పూడిక లేదా అడ్డంకులు ఏర్పడక ముందే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వాటిని అంచనా వేసి ( నివారించే అవకాశం ఉంటుంది. లైవ్ డిజిటల్ మ్యాపింగ్: శాటిలైట్ మరియు పరిజ్ఞానంతో నగరం కింద ఉన్న మొత్తం సీవరేజ్ నెట్‌వర్క్‌ను లైవ్ డిజిటల్ మ్యాప్‌కు అనుసంధానిస్తారు. రియల్-టైమ్ మానిటరింగ్: నగరవ్యాప్తంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కార్యాలయం నుంచే ట్రాక్ చేయడానికి, పర్యవేక్షించడానికి రియల్-టైమ్ డాష్‌బోర్డ్స్ ఏర్పాటు చేయబడతాయి. విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. 90 రోజుల ప్రత్యేక కార్యాచరణ ద్వారా ఇప్పటికే పారిశుద్ధ్య నిర్వహణలో మంచి ఫలితాలు సాధించాం. ఇప్పుడు ఈ టెక్నాలజీని జోడించడం ద్వారా డీ-సిల్టింగ్ పనుల్లో ఆటోమేటిక్ పొజిషనింగ్ సులభమవుతుంది. ఇది పారిశుద్ధ్య కార్మికుల భద్రతను పెంచడమే కాకుండా, నగరవాసులకు మెరుగైన సేవలు అందిస్తుంది అని వివరించారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో జలమండలి ఆపరేషన్ డైరెక్టర్ వినోద్ భార్గవ, సీజీఎం నాగేందర్, జీఎం శ్యాం సుందర్ నాయక్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అన్నదానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃకృష్ణ గోపాల్ సేవా సమితి వారు శుక్రవారం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. నిత్య సేవా కార్యక్రమంలో భాగంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించామని ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు కపిల్‌కుమార్ అగర్వాల్ అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సచిన్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, ఈసి సభ్యులు సిద్దార్ద్ పాల్చం, సునీల్, సురేష్, కోశాధికారి కుష్ అగర్వాల్ పాల్గొన్నారు.

## జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నేడు ముగ్గుల పోటీలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃజాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సాహెబ్‌నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ లోని సాయి మందిరం ప్రాంతంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ తెలిపారు. పోటీల్లో విజేతలకు మొదటి బహుమతిగా 3 వేల రూపాయల నగుదు, రెండవ బహుమతి 2 వేల రూపాయల నగదు, మూడవ బహుమతిగా వేయి రూపాయల నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని, పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని వారు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న వారు ఒక్క రూపాయి ఎంట్రీ ఫీజు మాత్రమే ఉంటుందన్నారు. సాయి మందిరం మహిళా కమిటి, రాజు పాల డైరీ దుబాయ్ రాజు దంపతులు, యస్.కె. యన్ కళాక్షేత్రం వూ స్కూల్ వారి సహకారంతో నిర్వహించే ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన దలచిన వారు వివరాలు, పేర్ల నమోదు కోసం శ్రీ మతి గాయత్రి 8341963415 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఈ సందర్బంగా భావన శ్రీనివాస్ తెలిపారు.

# అల్ట్రా ప్రీమియం ఓడియన్ మాల్ ప్రారంభం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచ స్థాయి షాపింగ్, డైనింగ్, వినోదాల సమ్మేళనంగా ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లో ఏర్పాటు చేసిన అల్ట్రా ప్రీమియం ఓడియన్ మాల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓడియన్ మాల్ డైరెక్టర్ తుల్లా విజయేందర్ గౌడ్ మాట్లాడుతూ ఓడియన్ మాల్ ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌కు ఒక కొత్త అధ్యాయాన్ని తీసుకొస్తుందని తెలిపారు. ఈ మాల్ ద్వారా మొదటిసారిగా వినూత్న కాన్సెప్ట్‌లు ఈ ప్రాంతానికి పరిచయం కానున్నాయన్నారు. సినిమా సంస్కృతికి చిరునామాగా నిలిచిన ఈ ప్రాంతంలో మొట్టమొదటి మల్టీప్లెక్సా ఐనాక్స్ ఆధ్వర్యంలో అత్యాధునిక సినిమా థియేటర్‌ను ఓడియన్ మాల్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. భారతదేశంలో తొలి కృత్రిమ మేధ ఇంటిగ్రేటెడ్ మాల్గా ఓడియన్ మాల్ నిలవనుందన్నారు. ఆపరేషనల్ ఎఫిషియెన్సీ, సందర్శకుల నావిగేషన్, భద్రతను మెరుగుపరిచే స్మార్ట్ సిస్టమ్‌లను అమలు చేయడం ద్వారా రిటైల్ మౌలిక వసతుల రంగంలో ఓడియన్ మాల్ ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పనుందన్నారు. ఈ సందర్భంగా ఓడియన్ మాల్ ప్రమోటర్లు అమర్‌నాథ్ వుప్పలంచ మాట్లాడుతూ అత్యుత్తమ షాపింగ్, లైఫ్‌స్టైల్ గమ్య స్థానాన్ని నిర్మించాలన్న దృష్టితో ఓడియన్ మాల్ ఏర్పాటు చేశామన్నారు. నాణ్యత, నవీనత, వినియోగదారుల సంతృప్తే మా లక్ష్యమన్నారు. రిటైల్, వినోదం, సామాజిక అనుభవాలను ఒకే వేదికపై సమన్వయం చేసే వేదికను నగరానికి అందించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఆధునిక సదుపాయాలు, వినియోగదారుల అనుభవాలపై ప్రత్యేక దృష్టితో ఓడియన్ మాల్ హైదరాబాద్ రిటైల్, లైఫ్‌స్టైల్ రంగానికి కొత్త నిర్వచనం ఇవ్వడమే కాకుండా ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లో ఒక ప్రతిష్ఠాత్మక ల్యాండ్‌మార్క్‌గా నిలవనుందని తెలిపారు.

ఈ మాల్ నగరవాసులకు అసాధారణమైన షాపింగ్ అనుభూతిని అందించనుంది. మారుతున్న నగర జీవనశైలిని దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ మాల్ అన్ని వయసుల వారికి ఆహ్లాదకరమైన, సౌకర్యవంతమైన షాపింగ్ వాతావరణాన్ని కల్పించనుంది. ఓడియన్ మాల్ ప్రీమియం లోకల్ బ్రాండ్లు, ప్రపంచ ప్రఖ్యాత అంతర్జాతీయ బ్రాండ్ల సమ్మేళనంతో వినియోగదారులకు విశిష్టమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తోంది. ఫ్యాషన్, లైఫ్‌స్టైల్, ఎలక్ట్రానిక్స్, నిత్యావసరాలతో ఈ మాల్ రూపుదిద్దుకుంది. ట్రెండ్ సెట్టింగ్ దుస్తులు, ఆకర్షణీయమైన యాక్సెసరీస్ ప్రత్యేకంగా ఎంపిక చేసిన లైఫ్‌స్టైల్ స్టోర్స్ వరకు షాపింగ్‌ను ఆసక్తిగా ఆస్వాదించే వారికి, నాణ్యతకు ప్రాధాన్యం ఇచ్చే వారికి ఓడియన్ మాల్ ఇష్టమైన గమ్యస్థానంగా మారనుంది. రిటైల్‌కే పరిమితం కాకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందించిన అనేక ఆధునిక సౌకర్యాలతో సందర్శకుల అనుభవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. వీటిలో విశాలమైన బహుళ అంతస్తుల పార్కింగ్ సదుపాయం, హై–స్పీడ్ ఎలివేటర్లు, ఆధునిక ఎస్కలేటర్లు, 247 సీసీటీవీ నిఘా, ఆధునిక భద్రతా వ్యవస్థలు, విశాలంగా ఉన్న కామన్ ఏరియాస్, వీల్‌చైర్ ఫ్రెండ్లీ యాక్సెస్, వాష్‌రూమ్స్, పవర్ బ్యాకప్ సదుపాయం ఉన్నాయి. ప్రత్యేక డైనింగ్ జోన్లో కేఫేలు, క్విక్ సర్వీస్ రెస్టారెంట్లు, ఫైన్ డైనింగ్ అవుట్‌లెట్లతో విభిన్న రుచులు అందుబాటులో ఉన్నాయి. ఫ్యామిలీ, యూత్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు వినోదంతో పాటు గుర్తుండిపోయే విహార అనుభవాలను అందించనున్నాయి. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్, ఎంఎల్‌సీ పీ మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ నేత తెలంగాణ ఉద్యమనేత మధు యాష్కి గౌడ్ ప్రమోటర్లు ? డెవలపర్లు ఓడియన్ మాల్ డైరెక్టర్ తుల్ల విజయేందర్ గౌడ్, ఓడియన్ మాల్ డైరెక్టర్ అమర్‌నాథ్ వుప్పలంచ, శాంత శ్రీ రామ్ కన్స్ట్రక్షన్స్ ఎండీ నర్సయ్య, పీవీఆర్ సినిమాస్ సీఈఓ ప్రమోద్ అరోరా, సైఫ్ అలీ ఖాన్, నజాఫ్ అలీ ఖాన్ పాల్గొన్నారు. ముషీరాబాద్ నియోజక వర్గం ఎమ్మెల్యే ముఠా గోపాల్ బీ ఆర్ ఎస్ నేత ముఠా జయ సింహా బిజెపి కార్పొరేటర్ ఏ.పావని వినయ్ కుమార్ హాజరయ్యారు.ఓడియన్ మేనేజ్ మెంట్ ను అభినందించారు.

# వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌ను వనస్థలిపురంలోనే కొనసాగించాలి : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃరెవిన్యూ శాఖ ( రిజిస్ట్రేషన్ మరియు స్టాంపులు ) ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంత్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వేరే చోటుకు తరలిస్తున్న విషయంపై చర్చించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మునగనూరు లోని గ్రామ పంచాయితీ కార్యాలయం వద్దకు తరలించడానికి సన్నాహాలు జరుగుతున్న నేపథ్యంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి ప్రస్తుత వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం బిల్డింగ్ యజమాని తడకమల్ల విష్ణుమూర్తి తో కలిసి వెళ్లి ప్రభుత్వం కార్యదర్శి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రార్ రాజీవ్ గాంధీ హనుమంతు ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అట్టి బిల్డింగ్ నందు ఉన్న సబ్‌రిజిస్టర్డ్ భవనం రూపాయి అద్దె లేకుండా దాదాపు 30 సంవత్సరాలు ఉచితంగా ఇవ్వడానికి బిల్డింగ్ యజమాని తడకమళ్ల విష్ణుమూర్తి ముందుకు రావడం జరిగిందని, ప్రజా అవసరాలు దృష్టిలో పెట్టుకొని వనస్థలిపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వనస్థలిపురంలోనే కొనసాగించి దానికి అనుగుణంగా తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రిజిస్ట్రార్ తగు నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, మనోజ్‌గౌరిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

### పోటీలకు హాజరైన ఐద్వా ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఅఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం – సీనియర్ సిటి జన్ ఆధ్వర్యంలో లెక్షరర్స్ కాలనీలో సంక్రాంతి ముగ్గులు పోటీలు జరిగాయి. కాలనీ మహిళలు అధిక సంఖ్యలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో మొదటి బహమతి జె. స్వప్న, ద్వితీయ బహుమతి ప్రణయరెడ్డి, తృతీయ బహుమతి పి. లావణ్యలు దక్కించుకున్నారు. పోటీలలో పాల్గొన్న వారందరికి ప్రోత్సాహక బహమతులు అందజేశారు. కార్యక్రమానికి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి హాజరై నేడు సమాజంలో సగభాగము ఉన్న మహిళలు ద్వితీయ పౌరురాలుగా కొనసాగుతున్నారని, మహిళలు అన్ని రంగాలలో ముందుకెళుతుంటె నేటి పాలకులు మహిళలను మను సంస్కృతి పేరున మహిళలను వంటిల్లుకే పరిమితం చేయాలని ఆదిమ కాలం నాటి సమాజాన్ని తీసుకురావాలని కుట్రలు పనున్నతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాషర్ట ఉపాధ్యక్షురాలు ఎల్. అరుణ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు తిరుమల సంధ్య, రాష్ట్ర నాయకురాలు శశికల, స్థానికక నాయకులు రాసూరి ఐలమ్మ, చింతపల్లి మంజుల, వీరమల్ల కళావతి, కీసరి నర్సిరెడ్డి, రాసూరి బిక్షపతి, చింతపల్లి కృష్ణయ్య, చిట్యాల జనార్దన్‌రెడ్డి, చిట్యాల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఎఐ హైదరాబాద్ సెంటర్‌కు బెస్ట్ బిల్డర్స్ డే సెలబ్రేషన్స్ అవార్డు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నిర్మాణ రంగంలో విశిష్ట సేవలందిస్తూ ముందంజలో ఉన్న బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సెంటర్‌కు 'బెస్ట్ బిల్డర్స్ డే సెలబ్రేషన్స్' నిర్వహణకు గాను ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. వినూత్న ఆలోచనలు, క్రమబద్ధమైన నిర్వహణ, సభ్యుల సమన్వయంతో అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఈ సత్కారం దక్కినట్లు నిర్వాహకులు తెలిపారు. నిర్మాణ పరిశ్రమలో నాణ్యత, ఆవిష్కరణలు, వృత్తిపరమైన విలువలను ప్రోత్సహించే దిశగా బి ఎ ఐ హైదరాబాద్ సెంటర్ చేపట్టిన కార్యక్రమాలు ఈ అవార్డు ద్వారా మరింత గుర్తింపు పొందాయి. బిల్డర్స్ డే వేడుకలను ఉత్సాహభరితంగా, పరిశ్రమకు దిశానిర్దేశం చేసే విధంగా నిర్వహించడం ప్రశంసలు అందుకుంది.

ఈ సందర్భంగా బి ఎ ఐ హైదరాబాద్ సెంటర్ చైర్మన్ మరియు శ్రీ ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ సల్లా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, "ఈ అవార్డు మా సెంటర్‌కు గర్వకారణమైన మైలురాయి. ఇది మా నిబద్ధమైన టీమ్, సభ్యుల కృషికి ప్రతిబింబం" అని అన్నారు. సీనయ్య , డి.వి.ఎన్ రెడ్డి , సచ్చిదానంద రెడ్డి తదితరుల నాయకత్వం, మార్గదర్శకత్వం ఈ విజయానికి దోహ దపడిం దని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూ, నిర్మాణ రంగ అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలను చేపడతామని బి ఎ ఐ హైదరాబాద్ సెంటర్ నాయకత్వం స్పష్టం చేసింది. ఈ అవార్డు మరింత బాధ్యతతో, ఉత్తమ సేవలతో ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలుస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు.

**IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.**

O.S. No. 5375 of 2025

Between:-

1. Mrs.Millena Veruska Sehgal, Aged about 43 years,Occ Household
2. Ms Sitara Sehgal, Aged about 12 years,Occ Student
3. Master Rudrah Sehgal, Aged about 9 years,Occ Student
4. Ms Kamala Sehgal, Aged about 5 years,Occ Student
5. Master. Mario Sehgal, Aged about 5 years,Occ Student, R/o H.No 13-3-595/A/7/2, Durga Nagar, Jiyaguida, Hyderabad. .... Plaintiffs

And

1. The Tahsildar, Asif Nagar Mandal,Hyderabad.
2. All Concerned ....Defendants

To,
All Concern

Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the legal status of Late Rahul Sehgal in O.S.No.5375 of 2025 and the same is posted to 03-02-2025 at 10.30 A.M. for appearance and objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)
**GAURAV KWATRA**
**THOMAS JOSEPH LLOYD**
Advocates & Associates
Office at M1 & M2, H.No. 3-6-728, Himayathnagar, Hyderabad
Ph. 9885058221.
COUNSEL FOR PLAINTIFFS

**IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.**

O.S. No. 5420 of 2025

Between:-

1. Mr Anand Hasmukhrai Domadia, S/o Late Hasmukhrai Uttamchand Domadia Alias Hasmukhrai Domadia, Age About 53years, Occ Business, R/o H.No 4-4-926/E/3, Situated, at Prem Bagh, Sultan Bazar, Hyderabad. .... Plaintiffs

And

1.The Tahsildar, Nampally Mandal, Hyderabad.
2. All Concerned ....Defendants

To,
All Concern

Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the legal status of Late Hasmukhrai Uttamchand Domadia Alias Hasmukhrai Domadia And Late Nirmala Hasmukh Rai Domadia in O.S.No.5420 of 2025 and the same is posted to 05-02-2025 at 10.30 A.M. for appearance and objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)
**GAURAV KWATRA**
**THOMAS JOSEPH LLOYD**
Advocates & Associates
Office at M1 & M2, H.No. 3-6-728, Himayathnagar, Hyderabad
Ph. 9885058221.
COUNSEL FOR PLAINTIFFS

# అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న : మైనంపల్లి వాణి హన్మంతరావు







మల్కాజిగిరి,మేజర్ న్యూస్: అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సతీమణి మైనంపల్లి వాణి అన్నారు. శుక్రవారం మల్కాజ్గిరి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి ఎన్ వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి రామచంద్ర సి సి పిఎల్ థియేటర్ ఎదురుగా నిర్వహించిన మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకల్లో మైనంపల్లి వాణి ముఖ్య అతిథిగా పాల్గొని కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి ఎన్ వి సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుమారుగా 2000 మందికి అన్నదానం చేశామని తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# 80 ఏళ్ల విభాగంలో మూడు గోల్డ్ మెడల్స్

## క్రీడాకారులను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ పోటీల్లో 80 సంవత్సరాల విభాగంలో మూడు గోల్డ్ మెడల్స్ సాధించిన రాజరాజేశ్వరమ్మని, అదేవిధంగా ఉమెన్ ఛాంపియన్, మెన్ ఛాంపియన్, ఛాంపియన్‌షిప్ గెలుచుకున్న మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా క్రీడాకారులందరినీ శుక్రవారం ఎమ్మెల్యే గాంధీ వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని విజయం సాధించడం ఎంతో అభినందనీయమని, యువతకు గొప్ప ఆదర్శమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు.మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ రెడ్డి ,జనరల్ సెక్రటరీ డి. లక్ష్మి ,ట్రెజరర్ శ్రీ లక్ష్మమ్మ,వైస్ ప్రెసిడెంట్ ద్వారకానాథ్,స్టేట్ ప్యాట్రన్, ఇగ్నైట్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ రమేష్,ప్యాట్రన్స్ కళ్యాణి, శ్రీదేవి ,పద్మశ్రీ ,సావిత్రి గోపాల్, చిరంజీవి రెడ్డి, గోపీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐ కాన్ ఫెలోషిప్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌:దివ్య దిశ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో అమలుఅవుతున్న యువ నాయకత్వ కార్యక్రమం ఐ కాన్ ఫెలోషిప్ ప్రోగ్రామ్ పోస్టర్‌ను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో లాంఛనంగా దివ్య దిశ ప్రతినిధులతోకల్సి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐకాన్ ఫెలోషిప్ ప్రోగ్రామ్‌ద్వారా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలనుంచి 13నుంచి 20సంవత్సరాల వయస్సుగల 80 మంది విద్యార్థులను నాయకత్వం,అవగాహన,ప్రతినిధిత్వ నైపుణ్యాలతో శక్తివంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. యువతలో సురక్షిత ప్రవర్తనలను ప్రోత్సహించడం,పీర్ -లెడ్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, జిల్లా స్థాయిలో స్థిరమైన యువ నాయకుల నెట్‌వర్క్‌ను ఏర్పరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్య మన్నారు. ఈ కార్యక్రమంలో దివ్య దిశ డైరెక్టర్ డా. ఐసిడోర్ ఫిలిప్స్, డి.కె.ఏ. ఆక్షియా ప్రతినిధి ఏలాంగోతోపాటు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలో పొంగల్ వేడుకలు

హైదరాబాద్, మేజర్ న్యూస్ :యూసుఫ్‌గూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఎన్ఎస్‌బీ నగర్లో ఈ సంవత్సరం పొంగల్ పండుగను ఎంతో ఆనందంగా నిర్వహించారు. ఈ వేడుకలను పాఠశాల ఉపాధ్యాయురాలు పి.వి. దుర్గాదేవి గారి ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది అందరూ కలిసి విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా జరిపారు.పొంగల్ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించేందుకు పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో, చెరకు కర్రలతో అలంకరించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి పండుగ వాతావరణాన్ని తీసుకు వచ్చారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పొంగల్ వంటను తయారు చేసి "పొంగలో పొంగల్" అంటూ ఆనందంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు మాత్రమే కాకుండా అన్ని సిబ్బంది సభ్యులు కూడా చురుకుగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పి.వి. దుర్గాదేవి గారు పొంగల్ పండుగ రైతుల శ్రమకు గుర్తింపుగా జరుపుకునే పండుగ అని, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడు కోవాల్సిన అవసరం ఉందని పిల్ల లకు వివరించారు. విద్యార్థులు



పాటలు పాడుతూ, చిన్న నాటికలు ప్రదర్శిస్తూ వేడుకను మరింత ఆకర్షణీయంగా చేశారు. ఈ పొంగల్ వేడుకల ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, సంస్కృతి పట్ల గౌరవం పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలో జరిగిన ఈ వేడుకలు అందరికీ మధుర జ్ఞాపకాలుగా నిలిచాయి.

## జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం

## అబ్దుల్లాపూర్‌మెట్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం అబ్దుల్లాపూర్‌మెట్ మండల నూతన సంవత్సరం క్యాలెండర్‌ను స్థానిక సి.ఐ అశోక్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. అనంతయ్య, ఇబ్రాహింపట్నం నియోజకవర్గం అధ్యక్షులు దండుగుల రాజు, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ముద్దంగుల బాల్‌రాజ్, అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షులు గుండె రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయి పూలే ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారిచే కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

- విజేతలకు నగదు బహుమతులు – పాల్గొన్న వారికి అభినందన పత్రాలు
- కార్యక్రమంలో పాల్గొన్న శరీర అవయవ దాన సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్. రామచంద్రరావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:సావిత్రి భాయి పూలే ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బాల బాలికలకు భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయిపూలే జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు పురస్కారాలు, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శరీర అవయవ దానం సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్. రామచంద్రరావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీ మంతి ఇందిర, వైస్ ప్రెసిడెంట్ పిట్టల అంజయ్య, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ సంగ్రామ్‌రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు సమాజంలో ఉన్నతులుగా ఎదగాలన్న సంకల్పంతో వారిని మరింత ప్రోత్సహించేందుకు గాను ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. సావిత్రి భాయి పూలే ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు జరుగుతాయని వారు పేర్కొన్నారు.

## అయోధ్యలోని శ్రీరాముడిని దర్శించుకున్న ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్.స్వరూపారాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌:అయోధ్యలోని శ్రీరామచంద్రుడి ఆలయాన్ని విజయనగర్‌కాలనీకి చెందిన ప్రముఖ సంఘ సేవకురాలు,మహిళా మండలి నాయకురాలు సి.ఆర్.స్వరూపారాణి సందర్శించి, ఆలయంలో శ్రీరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తన మొక్కుబడిని చెల్లించుకున్నారు. శ్రీరామచంద్రుడిని దర్శించుకున్న వారిలో విజయలక్ష్మి,సునీత, అనుసూయ,సుధారాణి, రజినీ తదితరులు ఉన్నారు.

## యువత ప్రాణాలు గాల్లో కలవొద్దు.. రోడ్డు భద్రతే ప్రాణాధారం : జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని మల్లెపల్లిలోని ఆటోమొబైల్ ట్రైనింగ్ సెంటర్ లో శుక్రవారం రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏటీసీ ప్రిన్సిపాల్ శ్రీమతి శైలజ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్ హాజరయ్యారు.

గణాంకాలు ఆందోళనకరంగా ఉన్నాయి

ఈ సందర్భంగా జేటీసీ రమేష్ మాట్లాడుతూ.. దేశంలో ఏటా 1,80,000 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తుండటం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. మరణించిన వారి కంటే నాలుగు రెట్లు ఎక్కువ మంది క్షతగాత్రులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణలో రాష్ట్రంలో ఏటా 7,600 మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. మృతుల్లో అత్యధికంగా 18 నుండి 34 ఏళ్ల వయస్సు గల యువకులే ఉంటున్నారని, దేశ భవిష్యత్తు ప్రమాదాల బారిన పడటం ఆందోళన కలిగించే అంశమని ఆయన అన్నారు. హెల్మెట్ ప్రాణరక్ష – వేగానికి కళ్ళెం వేయాలిద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేని వారిలోనే మరణాల సంఖ్య ఎక్కువగా ఉందని ఆయన గుర్తు చేశారు. వేగం ప్రధానం కాదు.. గమ్యం ముఖ్యం అని నినదిస్తూ, అతివేగం వల్లే ప్రమాదాలు జరుగుతాయని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా ఎవరూ వాహనాలు నడపవద్దని ఆయన సూచించారు. విద్యార్థులకు సూచనలు ప్రిన్సిపాల్ శైలజ మాట్లాడుతూ... 18 ఏళ్లు నిండకుండా, సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా విద్యార్థులు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు కూడా దీనిపై దృష్టి సారించాలని సూచించారు. హైదరాబాద్ ఆర్టీవో పురుషోత్తమ రెడ్డి మాట్లాడుతూ... రోడ్డు దాటేటప్పుడు విద్యార్థులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం లేదా రోడ్డు దాటడం వంటి ప్రాణాంతక అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. సేఫ్ రోడ్స్ – సేఫ్ హైదరాబాద్ మనందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ఆర్టిఏ మెంబర్ సురేష్ లాల్: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించినప్పుడే ప్రమాదరహిత సమాజం సాధ్యమవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు సౌత్ జోన్ ఎం వి ఐ రవీందర్, ఏటీసీ ట్రైనింగ్ ఆఫీసర్లు ఎస్. శ్రీనివాసులు, శ్రీమతి బాలమని, రాజశేఖర్ రెడ్డి, ఓంకారం, వెంకటేష్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ నగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దొంగతనం పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో రెండు రోజుల క్రితం స్వామివారి నగలు, వెండి ఆభరణాలు దొంగతనానికి గురైన ఘటన కలకలం రేపింది. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావుతో కలిసి శుక్రవారం ఆలయాన్ని సందర్శించి ఘటనపై ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి నుంచి ఘటనకు సంబంధించిన పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. దొంగతనానికి పాల్పడ్డ దుండగులను పట్టుకునేందుకు ఇప్పటికే పోలీసులు రంగంలోకి దిగారని, పోలీస్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన నిందితులను పట్టుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఎంతటి నిఘా వ్యవస్థ ఉన్నప్పటికీ పక్కా ప్రణాళికతోనే దుండగులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, త్వరలోనే నిందితులను అరెస్ట్ చేసి కఠిన శిక్ష విధించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన మౌలిక సదుపాయాలకు వెన్నెముకగా మెట్రాలజీ

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో జాతీయ భౌతిక ప్రయోగశాల డైరెక్టర్ ప్రొఫెసర్ ఆచంట వేణుగోపాల్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఒక దేశం యొక్క నాణ్యమైన మౌలిక సదుపాయాలకు వెన్నెముకగా మెట్రాలజీ నిలుస్తోందని జాతీయ భౌతిక ప్రయోగశాల డైరెక్టర్ ప్రొఫెసర్ ఆచంట వేణుగోపాల్ చెప్పారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'క్వాంటం టెక్నాలజీలకు క్వాంటం మెట్రాలజీ, మెట్రాలజీ' అనే అంశంపై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. విస్తరిస్తున్న క్వాంటం టెక్నాలజీల అభివృద్ధిలో ఖచ్చితత్వ కొలత యొక్క కీలక పాత్ర, ఈ సాంకేతికతల భవిష్యత్తులో అందివచ్చే విస్తారమైన ఉపాధి అవకాశాలను డాక్టర్ వేణుగోపాల్ వివరించారు. భారతదేశంలో క్వాంటం టెక్నాలజీలను అభివృద్ధి చేయడానికి, ముందుకు తీసుకెళ్లడానికి మరిన్ని ప్రయత్నాలు అవసరమని ఆయన స్పష్టీకరించారు. జాతీయ భౌతిక ప్రయోగశాల, దాని జాతీయ బాధ్యతలు, క్షిపణుల నుంచి అంతరిక్షం వంటి వ్యూహాత్మక రంగాల వరకు ఈ సంస్థ సహకారంపై సమగ్ర అవలోకనాన్ని అందించారు. అకౌస్టిక్ గ్యాస్ థర్మోమెట్రీ, సీఎస్–ఫౌంటెన్ అటామిక్ క్లాక్, భారత ప్రామాణిక సమయం (ఐఎస్ టీ) యొక్క నిరంతర నిర్వహణతో సహా ఎన్ పీఎల్ లోని అత్యాధునిక సౌకర్యాలను కూడా ఆయన వివరించారు. జాతీయ మెట్రాలజీ సంస్థల ప్రపంచ నెట్ వర్కు గురించి చెబుతూ, శాస్త్రీయ, సాంకేతిక పురోగతికి గుర్తించదగిన, అధిక ఖచ్చితత్వ కొలతలు అవసరమని చెప్పారు. భవిష్యత్తు మెట్రోలజీ వినియోగంలో నానోఫోటోనిక్స్ యొక్క ప్రాముఖ్యత, వీటి మూలాలు, వాటిని కనిపెట్టే పరికరాల కోసం సింగిల్–ఫోటాన్ మెట్రాలజీ, లేబుల్–ఫ్రీ సింగిల్–మాలిక్యూల్ డిటెక్షన్, ఇంటిగ్రేటెడ్ క్వాంటం సర్క్యూట్ల కోసం ప్లాట్ ఫారమ్ ల సామర్థ్యాన్ని పెంచడం అవశ్యమని ఆయన పేర్కొన్నారు. తొలుత, గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ బీ.వీ.ఆర్. టాటా వక్తను పరిచయం చేయగా, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, భౌతికశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి.విశ్వం తదితరులు అతిథిని సత్కరించారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు హాజరై, సందేహాలను అడిగి తెలుసుకున్నారు.

## హిందీ ప్రచార సభ క్యాలెండర్ ఆవిష్కరించిన గవర్నర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :హిందీ ప్రచార సభ హైదరాబాద్ రూపొందించిన 2026 వార్షిక క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ ను హిందీ ప్రచార సభ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. పలు రాష్ట్రాల్లో 90 ఏళ్లుగా హిందీ భాషాభివృద్ధికి హిందీ ప్రచార సభ హైదరాబాద్ చేస్తున్న కృషి విశేషమని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. అనంతరం హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి, కేంద్ర సహకార, ఎర్త్ అండ్ సైన్సెస్ మంత్రిత్వ శాఖల హిందీ సలహాదారుడు ఎస్.గైబువల్లి మాట్లాడుతూ తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ ,మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో హిందీ భాషాభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతుందని వివరించారు. తద్వారా అనేక మంది హిందీ ఉపాధ్యాయులుగా, అధ్యాపకులుగా, అనువాదకులుగా, వ్యాఖ్యాతలుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ కార్యాలయ లోక్ భవన్ కార్యదర్శి దాన కిషోర్, హిందీ ప్రచార సభ హైదరాబాద్ న్యాయ సలహాదారుడు జె. వెంకట రామనర్సింహారెడ్డి, విశేషాధికారి శృతికాంత్ భారతి, సాహిత్య కార్యదర్శి బిచ్చయ్య, రిజిస్ట్రార్ శంకర్ సింగ్ ఠాకూర్, తెలంగాణ హిందీ ప్రచార సభ అధ్యక్షుడు రామచందర్ ,కార్యదర్శి ఏకే రాజు, కోశాధికారి జాకీర్ పాషా ,జె వెంకటేశ్వర్, నామ్ దేవ్ వ్యాగ్మోడే , శివలింగం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ చేత 55 శాస్త్రీయ భారతీయ భాషల సాహిత్య కృతుల ఆవిష్కరణ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బుధవారం న్యూఢిల్లీలో శాస్త్రీయ భారతీయ భాషల్లో రూపొందించిన 55 సాహిత్య కృతులను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశ భాషా వారసత్వాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, శాస్త్రీయ జ్ఞాన సంప్రదాయాలను సమాజానికి చేరువ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సాహిత్య సమాహారంలో కేంద్ర భారతీయ భాషల సంస్థ (కేంద్ర భారతీయ భాషల సంస్థ పరిధిలోని ఉత్తమతా కేంద్రాలు రూపొందించిన 41 పుస్తకాలు, అలాగే కేంద్ర శాస్త్రీయ తమిళ సంస్థ (కేంద్ర శాస్త్రీయ తమిళ సంస్థ ప్రచురించిన 13 పుస్తకాలు ఉన్నాయి. అదనంగా, తిరుక్కురళ్‌ను భారతీయ సంకేత భాషలో వివరించే ప్రత్యేక శ్రేణిని కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కన్నడ, తెలుగు, మలయాళం, ఒడియా, తమిళం వంటి భాషల్లోని ముఖ్యమైన శాస్త్రీయ పరిశోధనాత్మక రచనలు ఈ గ్రంథాల్లో పొందుపరిచినట్లు అధికారులు తెలిపారు. భారతీయ భాషల సాహిత్య సంపదను విద్యా పరిశోధనల కేంద్రంగా నిలిపి, సాంస్కృతిక గర్వాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. భారతీయ సంకేత భాషలో తిరుక్కురళ్ వివరణ చేర్చడం ద్వారా సమావేశ భారతదేశం అనే భావనకు బలమిచ్చినట్లయిందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత ప్రభుత్వం భారతీయ భాషల అభివృద్ధి, ప్రోత్సాహానికి విశేష కృషి చేస్తోందని తెలిపారు. షెడ్యూల్ జాబితాలో భాషల విస్తరణ, శాస్త్రీయ గ్రంథాల అనువాదం, మాతృభాషల్లో విద్య ప్రోత్సాహం వంటి చర్యలు ఇందుకు నిదర్శనమని అన్నారు. భారతీయ భాషలు ఎన్నో సవాళ్లను తట్టుకుని నిలిచినవని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వినీత్ జోషి (కార్యదర్శి ఉన్నత విద్య), చాము కృష్ణ శాస్త్రి (ఛైర్మన్, భారతీయ భాషా సమితి), ప్రొఫెసర్ శైలేంద్ర మోహన్ (డైరెక్టర్, ), ప్రొఫెసర్ ఆర్. చంద్రశేఖరన్ (డైరెక్టర్, ), మన్మోహన్ కౌర్ తదితరులు పాల్గొన్నారు. భారతీయ భాషల పరిరక్షణ, ప్రోత్సాహానికి కృషి చేసిన అన్ని సంస్థలకు మంత్రి అభినందనలు తెలియజేశారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఘనంగా గోదా దేవి అమ్మవారి సారె కార్యక్రమం



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో గోదా దేవి అమ్మవారి సారే కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి సమర్పించేందుకు సారెను తీసుకుని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నుండి శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానం వరకు ఊరేగింపుగా వెళ్లి శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.

అమ్మవారి నామస్మరణతో, భక్తి గీతాల మధ్య జరిగిన ఈ సారే ఊరేగింపులో మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తుల సందడి, ఆధ్యాత్మిక వాతావరణంతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ధర్మకర్త చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, కట్ట శంకర్ రెడ్డి, సంతోష్ గుప్తా, రమణా రెడ్డి, విశాల్ సాగర్, నర్సింగరావు, రాములు గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరికి స్వామి వివేకానంద ఎక్సిలెన్స్ అవార్డు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర పశువర్ధక, డైరీ, ఫిషరీస్, క్రీడలు మరియు యువజన సంక్షేమ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కి స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు 2026 ను ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ నేడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జనవరి 11వ తేదీ ఆదివారం బంజారాహిల్స్ లోని మినిస్టర్స్ క్వాటర్స్ లో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేస్తారని తెలిపారు.

గత 40 సంవత్సరాలుగా మక్తల్ శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా 2001లో సర్పంచ్ గా 2014లో ఎంపీటీసీ జడ్పిటిసిగా అంచలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టం పటిష్టతకు ఎనలేని కృషి చేశారు. 1995లో మక్తల్ కాంగ్రెస్ కార్యదర్శిగా 1996 నుండి 2001 ఒకటి వరకు మహబూబ్నగర్ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ గా, డిసిసి నారాయణపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి 20 23 లో శాసనసభ్యులుగా గెలుపొంది తర్వాత కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ రేవంత్ రెడ్డి శ్రీ వాకిటి శ్రీహరి సేవలను గుర్తించి మంత్రి పదవి ఇచ్చారని తెలిపారు.

# మౌలాలిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు

**- రక్తదాన శిబిరాలు , పేదలకు దుస్తులు పంపిణీ, అన్నదానం - పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలతోనే మైనంపల్లి సంతృప్తి : మైనంపల్లి వాణి**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : నేతల పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, పార్టీ శ్రేణులు తభ డబ్బులు వృధా చేయకుండా పేదలకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తేనే మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సంతోషిస్తారని ఆయన సతీమణి మైనంపల్లి వాణి అన్నారు. హనుమంతరావు జన్మదిన సంబురాలలో భాగంగా మల్కాజిగిరి, మౌలాలి సర్కిళ్ళ పరిధిలలో వివిధ డివిజన్ లలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

మౌలాలి చౌరస్తాలో డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, కంటెస్టెడ్ కార్పోరేటర్ ఉమామహేశ్వరీ యాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అలాగే మైనారిటీ నేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ కార్యదర్శి ఎండీ ఫరూక్ ఆధ్వర్యంలో మౌలాలి చౌరస్తాలో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు.అలాగే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణీ చేశారు. పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హజరైన మైనంపల్లివాణి హన్మంతరావు ఈ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ప్రారంభించి కార్యక్రమ నిర్వాహకులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ రామచంద్ర సి సి పిఎల్ దగ్గర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి ఎన్ వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మైనంపల్లి హనుమంతరావు జన్మ దిన వేడుకకు ఆయన సతీమణి మైనంపల్లి వాణి ముఖ్యఅతిథిగా పాల్గొని భారీ కేకును కట్ చేశారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఇన్చార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి బిబ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ బి బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శీను డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ కంటె స్టెడ్ కార్పొరేటర్ పోతుల ఉమామహేశ్వరి వినోద్ యాదవ్ డివిజన్ సీనియర్ నాయకులు అరుణ్ గౌడ్, వెంకటేష్, అమి త్ భాయ్, ప్రతాపరెడ్డి, చుంకు శ్రీనివాస్, గడ్డం సత్తి, చంద్ర కాంత్, నర్సింగ్ రావు, భీమ్రాజ్, కృష్ణ ముహమ్మద్ ముక్తార్, అన్ను, షకీల్, చరణ్, ప్రేమ్, ఇర్ఫాన్, బాకర్ పాండురంగ చారి, నాగార్జున నాయుడు,మహిళా నాయకురాలు భాగ్యరాణి, మైముదా బేగం, అనిత, జాన్వి, సునీత, పద్మ, పద్మావతి, కాసింబి, యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్, చరణ్, లడ్డు, బన్నీ, అక్కి, నిఖిల్, సాయి, నాని, అరవింద్, నవీన్, నరసింహ, శివ, తనీష్, హనీష్, రిషి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న వెయ్యి కోట్ల సబ్సిడీలను విడుదల చేయాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న దాదాపు రూ .1000 కోట్ల సబ్సిడీలను ఎస్సీ , ఎస్టీ పారిశ్రామికవేత్తలకు వెంటనే విడుదల చేయాలని ఎం ఎస్ ఎం ఈ రైట్స్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు కోరారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ మందాల డానియల్ మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వ కాలంలో ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు సబ్సిడీలు అందక పూర్తిగా మోసపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా ఎస్సీ ,ఎస్టీ పారిశ్రామికవేత్తలకు అండగా నిలిచింది శూన్యం అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఇప్పటివరకు దాదాపు 20 వేల పరిశ్రమలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల ఈఎంఐలు పూర్తయిన, సబ్సిడీలు అందకపోవడం దురదృష్టకరమన్నారు. షూరిటీలు లేకుండా బ్యాంకులు లోన్ ఇవ్వాలని కోరారు. సిబిల్ స్కోర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిని అడ్డుపెట్టుకొని బ్యాంకర్లు లోను ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని తెలిపారు. ఈ విధమైన అధికారుల తీరుతో రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతుందని చెప్పారు. తమ సంస్థ అనేక జిల్లాలలో బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు ఇప్పించామని అన్నారు. రాష్ట్రవ్యాప్త పరిశ్రమలు స్థాపించే వారికి తమ సంస్థ అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంస్థ జనరల్ సెక్రెటరీ జె .మాధవి, ఉపాధ్యక్షులు ప్రవీణ్, టెక్నికల్ సలహాదారులు సిహెచ్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

## కూకట్‌పల్లి కోర్టులో సడక్ సురక్షా అభియాన్2026 అవగాహన కార్యక్రమం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సడక్ సురక్షా అభియాన్2026 అవగాహన కార్యక్రమం కూకట్‌పల్లి కోర్టు మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో 3వ అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి. గోవర్ధన్ రెడ్డి, అదనపు ఫ్యామిలీ కోర్టు జడ్జి సి. విక్రం, సీనియర్ సివిల్ జడ్జి సంధ్య రాణి పాల్గొన్నారు. అలాగే మేజిస్ట్రేట్లు ప్రతీక్ సిహాగ్, పృథ్వీ రాజ్, శాలిని, గిరిజ, వెంకటరమణ సుహాస్, అపర్ణ, జాహ్నవి, సుదర్శన్ రెడ్డి తదితర న్యాయమూర్తులు హాజరయ్యారు. అదేవిధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, సీనియర్ అడ్వకేట్లు, మహిళా అడ్వకేట్లు, జ్యుడిషియల్ ఉద్యోగులు మరియు మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం అందరూ కలిసి రహదారి ప్రమాదాలను నివారించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రహదారి భద్రతను పరిరక్షించేందుకు ప్రతిజ్ఞ చేశారు.సడక్ సురక్షా అభియాన్2026 అవగాహన కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

# విదేశాల్లో కూడా సాధ్యంకాని వ్యాధికి కిమ్స్‌లో విజయవంతంగా చికిత్స

## ఎనిమిదేళ్లుగా వెంటాడిన జాండీస్ వ్యాధికి శాశ్వత విముక్తి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎనిమిదేళ్లుగా తీవ్రమైన జాండీస్ (పసకలు) రోగంతో బాధపడుతూ చికిత్స కోసం విదేశాలకు వెళ్లి కోటి రూపాయాలకు పైగా ఖర్చు చేసినా ఫలితం రాకపోవడంతో చివరిగా కిమ్స్ హాస్పిటల్స్ కొండపూర్ కు వచ్చి జాండీస్ కి శాశ్వత చికిత్స పొందారు. కిమ్స్ హాస్పిటల్ కొండాపూర్ కు చెందిన సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, లివర్ ప్యాంక్రియాస్ స్పెషలిస్ట్ డాక్టర్ రావుల ఫణి కృష్ణ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ కు చెందిన 30 ఏళ్ల ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగికి ఎనిమిదేళ్ల క్రితం పాంక్రియాస్ లో ఏర్పడిన న్యూరోఎండోక్రైన్ ట్యూమర్ అని నిర్ధారణ అయింది. ఇది నెమ్మదిగా పెరిగే అరుదైన కణితిగా మారింది.దీంతో పిత్తనాళాన్ని అడ్డుకోవడం వల్ల జాండీస్ వ్యాధి వల్ల తరుచూ తీవ్రమైన వాంతులు, ఆహారం జీర్ణం కాకపోవడం వంటి తీవ్రమైన సమస్యలనుతో ఇబ్బంది పడుతున్నాడు.పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారడానికి కారణం కణితి పోర్టల్ వెయిన్‌ను ఆక్రమించడమే. ఇది పేగులకు రక్త సరఫరా చేసే ప్రధాన రక్తనాళం. ఈ నాళం మూసుకుపోవడంతో తీవ్రమైన పోర్టల్ హైపర్‌టెన్షన్ ఏర్పడి, అధిక ఒత్తిడితో నిండిన అనేక ప్రత్యామ్నాయ రక్తనాళాలు ఏర్పడ్డాయి. దీనివల్ల శస్త్రచికిత్స సమయంలో ప్రాణాంతక రక్తస్రావం జరిగే ప్రమాదం ఉండటంతో ఆపరేషన్ అసాధ్యమని పలుచోట్ల వైద్యులు తేల్చారు. దీంతో గత ఏడేళ్లుగా జాండీస్ రోగాన్ని తగ్గించేందుకు మెటాలిక్ బిలియరీ స్టెంటింగ్‌పై ఆధారపడాల్సి వచ్చింది. ఇవి ఐదు నుంచి ఆరు నెలలకే పనిచేస్తాయి. అదే క్రమంగా 24 సార్లకు పైగా ఈ ఆర్ సీపీ చేయించుకున్నాడు. అయినా జాండీస్ తగ్గకుపోగా, భరించలేని దురద, వాంతులు, తరచూ ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి కొనసాగింది. వివిధ ఆసుపత్రుల్లో చికిత్సల కోసం లక్షలు రుపాయాలు ఖర్చు చేశాడు. శాశ్వత పరిష్కారం కోసం రోగి పాంక్రియాటిక్ శస్త్రచికిత్సలకు ప్రసిద్ధిగాంచిన జర్మనీ, హైడెల్‌బర్గ్‌కు వెళ్లాడు. అక్కడ 1.5 కోట్ల వ్యయంతో 20 శాతం ప్రమాదంతో కూడిన శస్త్రచికిత్స ను సూచించారు.అది సాధ్యం కాక తిరిగి భారతదేశానికి వచ్చి, 28 మీ.గ్రా బిలిరుబిన్ స్థాయితో జ్వరం ఉన్న పరిస్థితిలో డా. ఫణి కృష్ణ బృందాన్ని సంప్రదించాడు.



మేము ముందుగా రోగికి పిటిబిడి (ఇది ఒక చిన్న శస్త్రచికిత్సా పద్ధతి, దీని ద్వారా చర్మం మీద చిన్న రంధ్రం చేయించి, కాలేయం ద్వారా పిత్త నాళాల్లో పెరిగిన పిత్తం బయటకు తీస్తారు. దీంతో జాండీస్ వ్యాధిని తాత్కాలి కంగా నియంత్రించి, శాశ్వత చికిత్స కోసం రెండు దశల్లో శస్త్రచికిత్స చేయాలని మా బృందం నిర్ణయించింది. గ్యాస్ట్రో, హెపాటోబిలియరీ, వాస్క్యులర్, లివర్ ట్రాన్స్‌ప్లాంట్ నైపుణ్యాలను సమన్వయంతో వినియోగించింది. మొదటి దశలో అత్యంత క్లిష్టమైన షంట్ శస్త్రచికిత్స నిర్వహించి, పేగుల రక్త ప్రవాహాన్ని కిడ్నీ నాళానికి మళ్లించాం. దీనివల్ల పోర్టల్ హైపర్‌టెన్షన్ తగ్గి, విపరీతంగా విస్తరించిన రక్తనాళాలు కుంచించుకుపోయాయి. దీంతో రక్తస్రావం లేకుండా ప్రధాన శస్త్రచికిత్స చేయడానికి మార్గం సుగమమైంది.రెండో దశలో దాదాపు 10గంటల పాటు సాగిన శస్త్రచికిత్సలో పిత్తనాళం అడ్డంకి, పేగుల అడ్డంకిని శాశ్వతంగా తొలగించారు. రక్తస్రావం లేకుండా ఈ శస్త్రచికిత్స పూర్తి కావడం వైద్య రంగంలో అరుదైన విజయంగా నిలిచింది. శస్త్రచికిత్స అనంతరం రోగి ఎలాంటి సంక్లిష్టతలు లేకుండా కోలుకున్నాడు. ఆరు నెలలకే తన ఐటీ ఉద్యోగానికి తిరిగి చేరి, ఎనిమిదేళ్ల బాధ నుంచి పూర్తిగా విముక్తి పొందాడు.

## నూతన సంవత్సరం సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన సిక్ లిగర్ సమాజ నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని సిక్ లిగర్ సమాజానికి చెందిన బచెత్తార్ సింగ్, హరీష్ సింగ్, రాజు సింగ్, మహేందర్ సింగ్, సంజు సింగ్, కరణ్ సింగ్, హారిపాల్ సింగ్ తదితరులు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిక్ సంప్రదాయ ఆచారాల ప్రకారం పగ్డీ, తల్వార్‌ను బహూకరించి వడ్డేపల్లి రాజేశ్వరరావు ని సత్కరించారు.అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, సిక్ లిగర్ సమాజానికి చెందిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ ఐక్యత, సాంస్కృతిక విలువలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి బీజేపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

# కార్మికుల హక్కుల కోసం అండగా ఉంటా : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్

**-ఘనంగా మున్సిపల్ సహకర్ మజ్దూర్ యూనియన్ ఐఎన్టీయుసి జెండా ఆవిష్కరణ**

**- సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కార్మిక సమస్యలు పరిష్కరిస్తానని హామీ**



జూబ్లీహిల్స్, (మేజర్ న్యూస్): మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి మరియు వారి హక్కుల సాధనకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వి. నవీన్ యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం యూసుఫ్‌గూడలోని జిహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో మున్సిపల్ సహకర్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో, ఐఎన్టీయుసి నేతృత్వంలో నిర్వహించిన ఐఎన్టీయుసి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఐఎన్టీయుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడి దుర్గ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, అనంతరం 2026 సంవత్సరానికి సంబంధించినఐఎన్టీయుసి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు: ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను గౌరవనీయ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి నాయకులు, అధిక సంఖ్యలో మున్సిపల్ కార్మికులు, సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అన్విత బ్రాండ్ అంబాసిడర్‌గా నందమూరి బాలకృష్ణ




- బ్రాండ్ ఫిల్మ్‌ను ఆవిష్కరించిన సంస్థ సీఎండీ అచ్యుతరావు బొప్పన
- హైదరాబాద్, విశాఖ, అమెరికా, దుబాయ్ లలో నూతన ప్రాజెక్టులు
- విజయవాడలో తొలిసారి అత్యంత ఎత్తైన బహుళ అంతస్తుల భవనాలు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అన్విత గ్రూప్ బ్రాండ్ అంబాసిడర్‌గా నటసింహం, హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ వ్యవహరించనున్నట్లు సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అచ్యుతరావు బొప్పన ప్రకటించారు. ఈ సందర్భంగా అన్విత గ్రూప్ రూపొందించిన బ్రాండ్ ఫిల్మ్‌ను శుక్రవారం హైదరాబాద్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన అచ్యుతరావు బొప్పన, ఐదు దశాబ్దాలకు పైగా సినీ ప్రయాణంతో పాటు విద్య, ఆరోగ్య రంగాల్లో బాలకృష్ణ గారు చేసిన సేవలు సమాజానికి ఆదర్శమని అన్నారు. మాట తప్పనుమడమ తిప్పను అనే విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన బాలకృష్ణ వ్యక్తిత్వం, అన్విత గ్రూప్ మౌలిక సిద్ధాంతాలకు అనుగుణంగా ఉందన్నారు. అందుకే ఆయనను బ్రాండ్ అంబాసిడర్‌గా కావాలని భావించడం, ఆయన ఒప్పుకోవటం సంస్థకు గర్వకారణమని తెలిపారు. 'బిల్డ్ హ్యాపినెస్' అనేదే అన్విత గ్రూప్ నినాదమని, అదే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లగల ప్రతినిధిగా బాలకృష్ణ నిలుస్తారని అచ్యుతరావు బొప్పన పేర్కొన్నారు. సంతోషంతో నిండిన శాశ్వత వారసత్వాన్ని నిర్మించే ప్రయాణంలో ఆయన భాగస్వామ్యం సంస్థకు మరింత బలాన్నిస్తుందన్నారు. భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలతో పాటు విజయవాడ, విశాఖలలో ప్రపంచ స్థాయి ప్రాజెక్టులను చేపట్టనున్నట్లు అచ్యుతరావు బొప్పన వెల్లడించారు. విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలో నగరంలోనే ఎత్తైన భవనాలను నిర్మిస్తామని చెప్పారు. రాబోయే 56 సంవత్సరాల్లో ప్రతి ఏడాది సుమారు వెయ్యి యూనిట్లను వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా అన్విత గ్రూప్ ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అన్విత గ్రూప్ డైరెక్టర్లు నాగభూషణం బొప్పన, శ్రీకాంత్ బొప్పన, విజయరాజు, హ్యాపీ హోమ్స్ డైరెక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి: కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :గత రెండు మూడు నెలలుగా తవ్వి వదిలేసిన జాతీయ రహదారి పక్కనున్న సర్వీస్ రోడ్డును తక్షణమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కూకట్ పల్లి నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇన్చార్జి మాధవరం కాంతారావు డిమాండ్ చేశారు.
భారతీయ జనతా పార్టీ వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ వంశీ రెడ్డి ఆధ్వర్యంలో సర్వీస్ రోడ్డు పనుల జాప్యంపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంతారావు మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కన చేపట్టిన సర్వీస్ రోడ్డు నిర్మాణం గత మూడు నెలలుగా నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ విషయమై గతంలోనే జీహెచ్ఎంసీ అధికారులను, సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను కలిసి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతోనే నేడు నిరసన చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు. అధికారుల హామీలు దున్నపోతుపై పడిన వర్షంలా మారాయని విమర్శించారు.
సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్, చెన్నై షాపింగ్ మాల్స్ సర్వీస్ రోడ్డును ఆక్రమించి వాహనాలను అడ్డంగా నిలిపివేయడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని, ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దిల్సుఖ్‌నగర్ నారాయణ స్కూల్‌లో సాంప్రదాయ బద్ధంగా మకర సంక్రాంతి వేడుకలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దిల్సుఖ్‌నగర్‌లోని నారాయణ స్కూల్లో మకర సంక్రాంతి వేడుకలు సాంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొనగా, ప్రి-ప్రైమరీ మరియు ప్రైమరీ విద్యార్థులు రంగురంగుల సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో చురుకుగా పాల్గొన్నారు. చిన్నారుల ఆనందంతో స్కూల్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను అందమైన రంగోలీలు, పూల అలంకరణలతో ముస్తాబు చేశారు. ఉపాధ్యాయులు చిన్నారులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను సులభంగా వివరించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ, ముక్కనుమ వంటి నాలుగు రోజుల పండుగ విశేషాలను ప్రిన్సిపల్ కె. కృష్ణవేణి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు భోగి మంటలు, ముగ్గుల పోటీలు, హరిదాసుల వేషధారణతో అలరించారు. అంతేకాకుండా స్కూల్ ప్రాంగణంలో పతంగులు ఎగరవేసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి తోటి విద్యార్థులు, అతిథులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమంబర్, ఆర్ఐ రవిప్రసాద్ (ఆర్ అండ్ డి హెడ్) పాల్గొన్నారు. అలాగే కో-ఆర్డినేటర్లు, వి.పి.లు రిజ్వానా, షాలిని, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మైనంపల్లి హన్మంతరావు జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాల నిర్వహణ అభినందనీయం : మైనంపల్లి వాణి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకను సామాజిక సేవా కార్యక్ర మాలతో ఘనంగా నిర్వహించడం అభినం దనీయం, ఆదర్శ ప్రాయమని మైనంపల్లి వాణి హన్మంతరావు అన్నారు. ఈ నెల 10 వ తేది మైనంపల్లి హన్మంతరావు 60వ జన్మ దినాన్ని పురస్కరించుకుని ఒక్క రోజు ముందుగానే వినాయక్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైనంపల్లి హన్మంతరావు సతీమణి మైనం పల్లి వాణి హాజరై కేక్ కట్ చేశారు. అనం తరం నాగరాజు ఆధ్వర్యంలో పేదల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభి మానులు పెద్ద సంఖ్యలో హాజరై హ్యాపీ బర్త్ డే హన్మంతన్న అంటూ జన్మదిన శుభాకాంక్ష లు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్య క్రమ నిర్వాహకుడు పిట్టల నాగరాజు మాట్ల డుతూ, మైనంపల్లి హనుమంతరావు సేవా భావన ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయక మన్నా రు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పీఎన్ ఆర్ గ్రూప్ సభ్యులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మీకాంత రెడ్డి, చంద్రశేఖర్, వెంకటేష్ యాదవ్, పిట్టల శ్రీనివాస్, బాలరా జు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## విద్యే సమాజాభివృద్ధికి పునాది ..రవికుమార్ యాదవ్

### సందయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్‌నగర్ గ్రామంలోని సందయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ పాల్గొని, తమ సొంత నిధులతో సందయ్య ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. గత ఎన్నో సంవత్సరాలుగా పదవ తరగతి విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో విద్యా సామగ్రిని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, విద్యే సమాజాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, గురువులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు, విద్యార్థినులకు మంచి బహుమతులు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అరుణ్ కుమార్ సీతారామరాజు, కృష్ణంరాజు, వేణు యాదవ్, నాగరాజు, సంగేని కృష్ణ, బాలాజీ, సునీల్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, వీరు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి

### ఏఐటీయూసీ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం పిలుపు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఈ నెల 18న ఖమ్మం నగరంలో జరిగే సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలనీ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి , తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశం రాష్ట్ర వ్యాప్త ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్, హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ తదితరులతో కలిసి సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాల గోడ పత్రికను బి. వెంకటేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశంలో 1925 ఆవిర్భవించి దేశ స్వతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు, ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర ఉన్నదన్నారు. సిపిఐ స్వాతంత్రం అనంతరం దేశంలో ఉన్న కార్మికులు, కర్షకుల సమస్యల పరిష్కారానికి వారిని ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. నాటి నుండి నేటి వరకు పేద, మధ్యతరగతి ప్రజల పక్షాన ఉంటూ అనేక పోరాటలు రూపకల్పన చేసిందిన్నారు. కార్మికులు, కర్షకులు, ప్రజల కోసం పని చేసే మన భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ముగింపు ఉత్సవాలలో రాష్ట్రంలోని అన్ని జిల్లా ఆటో డ్రైవర్లు పాల్గొని విజయవంతం చేయాలనీ బి. వెంకటేశం కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ నేతలు ఎస్. అశోక్, సిహెచ్. జంగయ్య, ఒమర్ ఖాన్, ఏం. కృష్ణ, ఏం. నరసింహ, శ్రీనివాస్, శ్యామ్ లాల్, మల్లి కార్జున్, కొంరెల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ జిల్లా జాగృతి మహిళా విభాగం అధ్యక్షురాలిగా కొంగరి ధరణి రాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ జాగృతి సంస్థ రాష్ట్రంలో త్వరలో ఒక రాజకీయ శక్తిగా రూపాంతరం చెందే క్రమంలో ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీలో ధరణి రాణి కొంగరి విద్యా విభాగ కమిటీలో స్థానం కల్పించారు. ఈ నియామకం పట్ల ఆమె తెలంగాణ జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ధరణి రాణి కొంగరి మాట్లాడుతూ, తమ నాయకురాలు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, విద్యా సమస్యలు, హక్కుల సాధన కోసం కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ జాగృతి బలోపేతానికి, సంస్థ లక్ష్యాల సాధనకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

# గౌతమ్ నగర్ డివిజన్‌లో...పేదలకు బ్లాంకెట్లు పంపిణీ





మల్కాజిగిరి,మేజర్ న్యూస్: గౌతమ్ థిగాగర్ 141 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్ ఆధ్వర్యంల మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి తినిపించారు. పేదలకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు పెద్ద ఎత్తున రక్త దానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైనంపల్లి హనుమంతరావు సతీమణి మైనంపల్లి వాణి హజరై కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఇంచార్జ్ లక్ష్మీకాంత రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శీను, మరియు గౌతమ్ నగర్ 141 డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్ కుమార్, మైనార్టీ నాయకులు ఎండి ఫరీద్, మల్కాజిగిరి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జీడి చరణ్, గౌత మ్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నిఖిల్, సీనియర్ నాయకులు సిరిగిరి రాజు , మేకల రాము, చెన్నయ్య ఎన్.ప్రభాకర్, హరి శంకర్, పరమేశ్, మిర్యాల రామచందర్ కన్నెమల నాగరాజు, సాయి, హరిశంకర్, వాటర్ సాయి, ఎం.సంతోష్రా రావు, కృష్ణారెడ్డి దశరద్, నర్సింగ్, చక్రవర్తి, సంజీవ, టైలర్ శంకర్, కొమురయ్య, రాములు, ఇస్త్రారి,యాదగిరి, మహిళా నాయకురాలు పుష్ప లత, కనక లక్ష్మి, సుమలత యాదవ్, లక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన సంబురాలలో భాగంగా శుక్రవారం మౌలాలి చౌరస్తాలో మైనారిటీ నేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ కార్యదర్శి ఎండీ ఫరూక్ ఆధ్వర్యంలో మౌలాలి చౌరస్తాలో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు.అలాగే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణీ చేశారు. పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి గా హజరైన మైనంపల్లి వాణిహన్మంతరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా విద్యాభివృద్ధికి ఫాతిమా షేక్ చేసిన సేవలు చిరస్మరణీయం: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా నిలిచిన మహనీయురాలు ఫాతిమా షేక్ అని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కొనియాడారు. శుక్రవారం యూసుఫ్‌గూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫాతిమా షేక్ 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరీక్ష ప్యాడ్ల పంపిణీ: ముందుగా పాఠశాల విద్యార్థులతో కలిసి ఫాతిమా షేక్ జయంతి కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేశారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీవిద్యార్థులకు వారి వార్షిక పరీక్షల నిమిత్తం ఉచితంగా పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. నేటి తరానికి ఆదర్శం: ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో విద్యకు దూరంగా ఉన్న వర్గాల కోసం, ముఖ్యంగా బాలికలు, అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం ఫాతిమా షేక్ చేసిన కృషి మరువలేనిదన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేలతో కలిసి విద్యను ఒక సామాజిక విముక్తి ఆయుధంగా మలిచిన ఆమె ధైర్యం, త్యాగం నేటి విద్యార్థులకు ఆదర్శమని పేర్కొన్నారు. విద్యే సమాజాన్ని మార్చే గొప్ప శక్తి అని, ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# మైనంపల్లి స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలు : పిట్టల నాగరాజు

ఫుట్ పాత్‌లపై నిద్రిస్తున్న పేదలకు బ్లాంకెట్స్ పంపిణీ చేసిన నాగరాజు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదినోత్సవం పురస్కరించుకు ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో రోడ్డు పక్కన నిదురించే నిరాశ్రయులకు బ్లాంకెట్స్ (దుప్పట్లు) పంపిణీ చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఫుట్ పాత్ లపై నిద్రించి చలికి వణుకుతూ సాయం కోసం ఎదురు చూస్తున్న నిరుపేదలైన నిరాశ్రయు లైన 160 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ పేదల పెన్నిధి, మాజీ ఎమ్మె ల్యే మైనంపల్లి హన్మంతరావు సేవా కార్యక్రమాలను స్ఫూర్తి గా తీసుకుని,తాను కూడా అనేక సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. హన్మంతన్న నిండు నూరేళు ఆరోగ్యంగా ఉండాలన్నారు. భవిష్యత్ లో ఆయన అత్యున్నత పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. రానున్న జీహెచ్ఎం సీ ఎన్నికల్లో ఆయన ఆశీస్సులతో తమకు కూడా సేవ చేసే భాగ్యం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మైనంపల్లి హన్మంతరావు ఇచ్చిన స్ఫూర్తితో తాను మరింత ఉత్సాహం గా ప్రజలకు సేవ చేస్తానని పిట్టల నాగరాజు స్పష్టం చేశారు.



# పాలమూరు నీటి వాటాపై ఐక్యం కావాలి



- పాలమూరును పండబెట్టి...డిండికి ఆత్రుత ఎందుకు !
- రిజర్వాయర్లు పూర్తి కాకముందే ప్రాజెక్టును ప్రారంభించిన మాజీ సీఎం కేసీఆర్
- నల్గొండ మంత్రులకు వున్న ధ్యాస... పాలమూరు మంత్రులకు లేదా..
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పాలమూరు ప్రజలకు అన్యాయం చేసే కుట్రలను తిప్పి కొట్టాలని, నీటి వాటాకై ఐక్యం కావాలని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ పిలుపునిచ్చారు.పాలమూరును పండబెట్టి... డిండికి అంత ఆత్రుత ఎందుకని,నల్గొండ మంత్రులకు వున్న ధ్యాస... పాలమూరు మంత్రులకు లేదా అని ప్రశ్నించారు.శుక్రవారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.పాలమూరు ఎత్తిపోతలకు జూరాల నుంచి నీటిని నింపి ఉంటే సమస్య ఉండేది కాదని, శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి మొదట రోజుకు 2 టిఎంసీలు తోడాలని, ఆ తరవాత రోజుకు 1.5 టిఎంసీలు తోడాలని ప్రాజెక్టు పనులు ప్రారంభించారన్నారు.అందుకోసం నార్లాపూర్ వద్ద ఒక రిజర్వాయర్ 7.95 టిఎంసీ, ఏదుల దగ్గర 5.91 టిఎంసీ, వట్టెం దగ్గర 14.47 టిఎంసీ, కరివెన దగ్గర 16.9 టిఎంసీ, ఉదండాపూర్ దగ్గర 15.61 టిఎంసీ, లక్ష్మీదేవిపల్లి వద్ద 2.5 టిఎంసీ నీటిని ఈ రిజర్వాయర్ల ద్వారా వాడుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 2015, జులై, 11న కరివెన వద్ద ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు 2023లో ఎలక్షన్ స్టంట్ కోసం అప్పటి సీఎం కేసీఆర్ రిజర్వాయర్లు పూర్తి కాకముందే నీళ్లు అప్పటికప్పుడు నింపుతున్నట్లు ఆగమేఘాల మీద ప్రాజెక్టును ఓపెనింగ్ చేసి జనాలను పిచ్చోళ్లను చేసింద్రని విమర్శించారు.పాలమూరు జిల్లా బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే కూడా పాలమూరుకు దక్కాల్సిన నీటిపై నల్గొండ మంత్రులు లోలోపలే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.నల్గొండ జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖా మంత్రి కదా.. ఆయనకు అన్ని ప్రాజెక్టులు సమానమే కదా.. మా జిల్లా ప్రాజెక్టులు పూర్తి కాకముందే మా జిల్లాకు వచ్చిన నీటిని తన జిల్లా ప్రాజెక్టులకు తరలించాలనుకోవటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.గతంలో డిండి ప్రాజెక్టుకు నీళ్ల విడుదలపై లేఖ రాసిన మంత్రి జూపల్లి కృష్ణారావు మౌనం విడాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఎల్బీసీని త్వరగా పూర్తి చేసి అక్కడి నుంచి ఎంతైనా నీటిని తీసుకుపోవచ్చు కదా అని నల్లగొండ నాయకులకు హితబోధ చేశారు.

ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజాప్రతినిధులు ఇకనైనా మేల్కొనకపోతే పాలమూరు ఆయకట్టు రైతుల భూములు ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు.

పాలమూరు రైతుల పక్షాన బీసీ పొలిటికల్ జేఏసీ పెద్ద ఎత్తున ఆందోళన, ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రంగారెడ్డి జిల్లా అద్యక్షులు గోటూరి రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు రేనట్ల మల్లేష్, వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ గూడుషా, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, కొల్లాపూర్ నియోజక కన్వీనర్ యశ్వంత్, మొయినాబాద్ మండల అద్యక్షులు శ్రీధర్, బాలేమియా తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సిఐ కాలనీలో బండారు మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

## పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీ సీనియర్ నాయకులు బండారు మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల ముగ్గుల పోటీల కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని ముగ్గులను తిలకించి, మహిళా సోదరీమణుల ను అభినందించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను నేటి తరానికి తెలియజేయడంలో ఇలాంటి ముగ్గుల పోటీలు ఎంతో ఉపయోగకరమని, మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని అన్నారు. పల్లె సంస్కృతి ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మర్రపు గంగాధర్ రావు, బండారు మహేందర్ ముదిరాజ్, పల్లె మురళి, వెంకటేశ్వరరావు,,డీఎస్ఆర్ కె ప్రసాద్ , కప్పెర రమేష్,,సాంబయ్య ,ఉమాకిషన్,జయం శంకర్, సుప్రజ, తాండ్ర కళావతి , ఉమా దేవి,రాణి ,శ్యామల, వాణి, చంద్రకళ, జ్యోతి కృష్ణవేణి, లక్ష్మి,భవాని, ఉమా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరికి వెళ్తే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి : బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ డివిజన్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు సైబరాబాద్ పోలీసులు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్బంగా ఏసీపీ నరేష్ రెడ్డి ప్రజలకు పలు సూచనలు చేశారు.

సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు

సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చుమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.

ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకుంటే ఉత్తమం. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు




సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊరెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని ఏసీపీ రెడ్డి తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# సైబరాబాద్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు

## గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలో రెండు వేర్వేరు ఘటనల్లో గంజాయి స్వాధీనం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసులు చేపడుతున్న చర్యలు కొనసాగుతున్నాయి. అయినప్పటికీ గంజాయి దందా పూర్తిగా అరికట్టలేకపోతున్న పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో తాజాగా రెండు వేర్వేరు ఘటనల్లో గంజాయి పట్టుబడటం సంచలనంగా మారింది.తాజా ఘటనలో గంజాయి డాన్ నీతూ సింగ్ జైలులో ఉండగా, ఆమె అల్లుడు కన్నయ్య సింగ్ గంజాయి విక్రయిస్తూ పట్టుబడ్డాడు. గంజాయి విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు శేరిలింగంపల్లి జోన్ ఎస్ఓటీ పోలీసులు, గచ్చిబౌలి పోలీసులు సంయుక్తంగా నానక్ రామ్ గూడలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కన్నయ్య సింగ్ వద్ద నుంచి సుమారు రూ.1.50 లక్షల విలువ చేసే 3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి డాన్ నీతూ సింగ్ వెనకుండి ఈ దందాను నడిపిస్తున్నారనే అనుమానాలను పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని ఎన్డీపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇదే పోలీసు స్టేషన్ పరిధిలో మరో ఘటనలో గోపనపల్లిలోని ఎన్టీఆర్ నగర్‌లో నివాసముంటున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన డెబు బాల అనే వ్యక్తిని గంజాయి విక్రయిస్తున్న సమయంలో శేరిలింగంపల్లి ఎస్ఓటీ పోలీసులు, గచ్చిబౌలి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. రాపిడో బైక్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు అతని వద్ద నుంచి రూ.35 వేల విలువ చేసే 670 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో కూడా ఎన్డీపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు సైబరాబాద్ పోలీసులు మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# అధికారులతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రోడ్డులో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ శుక్రవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రోడ్డును నూతనంగా సీసీ రోడ్డు రూపంలో అభివృద్ధి చేస్తున్న పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. మియాపూర్ డివిజన్‌లోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలన్నారు.నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం లక్ష్యంగా శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. అలాగే ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, డివిజన్ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ శ్రీ ప్రశాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ జగదీష్, అన్వర్, స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా సదస్సు, క్యాలెండర్ ఆవిష్కరణ!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా)14వ జాతీయ మహాసభల సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు జరిగింది. మహిళలు-భద్రత-ప్రభుత్వాల వైఖరి -అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా 2026 ఐద్వా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. డా.ఆవుల మంజులత(పూర్వ వీసీ తెలుగు విశ్వవిద్యాలయం), జర్నలిస్టు వన జ, ఐద్వా జాతీయ నేత పుణ్యవతి, మల్లులక్ష్మి(రాష్ట్ర కార్యదర్శి), ఆర్,అరుణ జ్యోతి(రాష్ట్ర అధ్యక్షురాలు), టి.జ్యోతి(ఉప్యాక్షురాలు),నేతలు -సరళ,ఆశాలత, ఆర్.నాగలక్ష్మి, ఇందిర,ఎం.వినోదలు పాల్గొన్నారు.

## ఆర్‌కె పురంలో  అడిషనల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి పర్యటన





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పరిధిలోని ఆర్ కె పురంలో శు క్రవారం జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులతో కలిసి పర్యటించా రు. ఈ సందర్భంగా ఆయన  ఏఓసీ నుంచి ఆర్ కె. పురం వరకు ఉన్న ప్రధాన రహదారు లు, ఆర్ యుబీ ఆర్ ఓబీల సమస్యలను ఆయన పరిశీలించారు. అనంతరం మల్కా జిగిరి జోనల్ కార్యాలయంలో జోనల్ కమి షనర్, డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లా డుతూ, అధికారులు ప్రజల సమస్యలపై  స్పందించి, వెంటనే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్, డిప్యూ టీ కమిషనర్  జకీయా సుల్తానా, ఉప కమి షనర్ గోపాల్ రావు, సిటీ ప్లానర్ శ్రీనివాస్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర .. వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్‌లోని ప్రసిద్ధ పెద్దమ్మ తల్లి ఆలయంలో భారతీయ జనతా పార్టీ నాయకులు  భూమండల జీవన్ భక్తిశ్రద్ధలతో తన మొక్కును తీర్చుకొని, కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించారు. సంప్రదాయబద్ధంగా, హిందూ సనాతన ధర్మ విలువలకు ప్రతీకగా ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా  భూమండల జీవన్ ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆలయాన్ని సందర్శించి అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో భారతీయ జనతా పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీ పోరాట దిశను వివరించి, రానున్న రోజుల్లో పార్టీని మరింత



బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి

### రవీంద్రభారతిలో మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాటా) వార్షికోత్సవ వేడుకలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 9 : విదేశాలలో స్థిరపడ్డ భారతీయులు తమ సాంస్కృతిని, సాంప్రదాయాలను మరవొద్దని వక్తలు అన్నారు . మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాటా) ఆధ్వర్యంలో 3వ వార్షికోత్సవ వేడుకలు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కి గౌడ్, జోగిని శ్యామల , జానపద కళాకారుడు డాక్టర్ లింగా శ్రీనివాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ సాంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశ సంస్కృతిని  విశ్వవ్యాప్తం చేయడానికి మాటా చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. మాటా అధ్యక్షుడు కిరణ్ దుగ్గిడి మాట్లాడుతూ.. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇచ్చామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న 600 మంది గ్రామీణ విద్యార్థులకు వేడుకలో సర్టిఫికెట్లు పంపిణీ చేశామని వివరించారు. కార్యక్రమంలో మాటా జనరల్ సెక్రటరీ విజయ్ భాస్కర్ కలాల్, ఇండియా కో–ఆర్డినేటర్ డా. విజయ్ భాస్కర్ బోల్లాం, మల్లిక్ రావు బొల్లా, సెక్రటరీ శ్రీధర్ గుడల తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు లిటిల్ మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు రామాచారి శిష్య బృందం ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి

## రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన పౌర సరఫరాల శాఖ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబేగంపేట సర్కిల్ పరిధిలోని పికెట్‌లోఉన్న చౌక ధరల షాపులను శుక్రవారం  రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలువురు రేషన్ కార్డుదారులతో నేరుగా మాట్లాడి తర్వాత ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన  ప్రజా పంపిణీ ద్వారా పంపిణీ అవుతున్న బియ్యం సహా అవసర సరుకుల సరఫరా,పరిమాణం,నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో సరుకులు నిర్దేశిత పరిమాణం, నాణ్యతా ప్రమాణాకు అనుగుణంగా పంపిణీ అవుతున్నాయా లేదా అనే విషయాన్ని కమీషనర్ పరిశీలించారు. చౌక ధరల దుకాణం డీలర్ ప్రవర్తన,లావాదేవీల్లో పారదర్శకత,సేవలపైకూడా రేషన్‌కార్డుదారులనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు.  తనిఖీల సమయంలో దుకాణం నిర్వాహణకు డీలర్ భరిస్తున్న రవాణా, లోడిగ్,ఆన్ లోడింగ్,సిబ్బంది వేతనాలు,విద్యుత్,నిర్వహణ తదితర వ్యయాలను కమీషనర్ అడిగితెలుసుకున్నారు. డీలర్ల న్యాయమైన సమస్యలను తగిన స్థాయిలో పరిశీలిస్తామంటూ తగిన భరోసా ఇస్తూనే, నిబంధనల ఉల్లంఘనలకు,అక్రమాలకు ఏట్టి పరిస్థితుల్లోను కారణాలు కావని ఆయన స్పష్టం చేశారు. చౌక ధరల దుకాణాల డీలర్లు అక్రమాలకు పాల్పడితే శూన్య సహనం పాటిస్తామని, అవసరమైతే వారిమీద క్రిమినల్ కేసులు నమోదు చేయడానికికూడా వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. ప్రజలకు అవసర సరుకులు  పారదర్శకంగా,న్యాయంగా,సమర్థవంతంగా  అందించడమే పౌర సరఫరాల శాఖ ప్రధాన లక్ష్యమని,నిల్వల మళ్ళింపు,తక్కువ సరఫరా లేదా ఇతర అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టంచేశారు. అదనంగా 1.75లక్షల కొత్త రేషన్ కార్డుల జారీ నేపథ్యంలో కొత్తగా చౌక ధరల దుకాణాల ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై పరిశీలన చేయాలని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న 50 ఎఫ్.పి. షాపుల పోస్టులను భర్తీ చేయాలని హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌ను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ. ఎం.రాజిరెడ్డి, డి.ఎస్.ఓ.శ్రీనివాస్,సాయి  అరుణ్,ఏ.ఆర్.కృష్ణవేణి,కె.సదానందం,డిప్యూటీ తహసిల్దార్ కిరణ్మయి,ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమ సంసిద్ధతపై కార్యశాల



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ 'పరిశ్రమ సంసిద్ధత' పేరిట శుక్రవారం ఒకరోజు కార్యశాలను నిర్వహించింది. టారో హీలర్, సంఖ్యాశాస్త్ర నిపుణురాలు, జీవిత లక్ష్యం, మనస్తత్వ కోచ్, ఎనర్జీ వెల్నెస్ మెంటార్ లిప్పీ భల్లాతో పాటు ప్రిన్స్ టన్ క్రోమాటోగ్రఫీ ఇంక్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నవీన్ కుమార్ కొట్టాక్కి ఈ కార్యశాలలో ప్రధాన వక్తలుగా పాల్గొన్నారు. స్వీయ–అవగాహనతో కూడిన శాస్త్రీయ ఆలోచన, అంతర్గత సమతుల్యత దృష్టి, ఉత్పాదకత, నిర్ణయం తీసుకోవడం, వృత్తిపరమైన నైపుణ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో వివరించారు. అనుభవపూర్వక కార్యకలాపాల ద్వారా, మానసిక దృష్టి, శ్వాస నియంత్రణ, శక్తి అవగాహన, చేతన చర్య వంటి భావనలను తెలుసుకోవడంతో పాటు ఔషధాలలో సమతుల్యతను పునరుద్ధరించడం, మనస్సులో సమతుల్యతను కాపాడుకోవడం మధ్య సారూప్యాలను తెలియజేశారు. కీలకమైన కార్యకలాపాలైన భావోద్వేగ భారాన్ని గుర్తించడం, శ్వాస ద్వారా దృష్టిని నియంత్రించడం, వ్యక్తిగత శక్తి నమూనాలను అర్థం చేసుకోవడం, ప్రతిచర్య నుంచి బుద్ధిపూర్వక ప్రతిస్పందనల గురించి వివరించారు. ఏకాగ్రతను పెంపొందించడానికి, పరధ్యానాలను నియంత్రించడానికి, నిర్ణయాలపై శక్తి ప్రభావాలను గుర్తించడానికి, తార్కిక తార్కికతను స్వీయ–అవగాహనతో అనుసంధానించే విధానాలను విశదీకరించారు.తొలుత, కార్యశాల నిర్వాహకుడు డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీ అతిథులను స్వాగతించి, సత్కరించారు. నిర్వాహక కార్యదర్శి డాక్టర్ గటడి శ్రీకాంత్ కార్యశాల లక్ష్యాలను వివరించారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. కార్యశాల సమన్వయకర్త డాక్టర్ బేడ దుర్గాప్రసాద్, అధ్యాపకులు తదితరులు కూడా పాల్గొన్నారు.

### నూతన హెల్దీ ప్రొడక్ట్స్‌ను ప్రారంభించిన డిఎస్ఆర్ లైఫ్ సైన్సెస్




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 9 : తెలంగాణ రాష్ట్ర ఆర్.ఎం.పి ,పిఎంపి, కమ్యూనిటీ ప్యారా మెడిక్స్ అండ్ అనుభవ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డిఎస్ఆర్ లైఫ్ సైన్సెస్ న్యాచురల్ ప్రోడక్ట్స్ ను ప్రారంభించారు. అనంతరం  డిఎస్ఆర్ లైఫ్ సైన్సెస్ వ్యవస్థాపకులు డి. సుదర్శన్ రెడ్డి ,వెంకట్ చౌదరి మాట్లాడుతూ.. న్యాచురల్ ప్రొడక్ట్స్ డా.వెంకట్ రెడ్డి సమక్షంలో లాంచ్ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.  గత 20 ఏళ్లగా మెడికల్ ఫీల్డ్‌లో ఎన్నో రకాల ప్రొడక్ట్స్‌ను తయారు చేసి ప్రశంసలు అందుకున్నామన్నారు. తాము తయారు చేసిన ప్రొడక్ట్స్ ఎలాంటి కెమికల్స్ లేకుండా సహజ సిద్ధంగా తయారు చేశామని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అనేక రోగాలు దరిచేరుతున్న సమయంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమన్నారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేని ప్యూర్ న్యాచురల్ ప్రొడక్ట్స్ ను తయారు చేశామని వివరించారు.

## స్వామియే శరణం అయ్యప్ప!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీలక్ష్మీగణపతి దేవాలయం (ఆర్టీసీ క్రాస్‌రోడ్స్) స్వామియే శరణం అయ్యప్ప శరణుఘోషతో మారుమ్రోగింది. గాంధీనగర్ డివిజన్‌కు చెందిన అయ్యప్పలు మండల దీక్ష పూర్తిచేసుకుని శబరిమలై బయలు దేరారు. ప్రత్యేక పూజలు అనంతం బయలు దే రారు. సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్  ఏ.వినయ్‌కుమార్  హాజరై అయ్యప్పభక్తులు తమ యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.కిట్టు గురుస్వామి, సుక్క యాదగిరి స్వామి, శివస్వామి తదితరులు పాల్గొన్నారు.ఆలయ ఈఓ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.